నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 4 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 4, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES





# ప్రభుత్వం మీదే ప్రతి పైసా మీదే

## ప్రజలే కేంద్రబిందువుగా సీఎం కేసీఆర్ పాలన





ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు జంబో చెక్కును అందజేస్తున్న మంత్రి కేటీఆర్, హోంమంత్రి మహమూద్ అలీ, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- గుడిసెల్లేని నియోజకవర్గంగా సిరిసిల్లను తీర్చిదిద్దుతా
- అర్హులైన వారందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదే
- ఎట్లుండె సిరిసిల్ల.. ఎట్లయిందో మార్పు ఆలోచించాలి
- ప్రభుత్వ పథకాల కోసం లంచం అడిగితే చెప్పండి.. బాధ్యులను సస్పెండ్ చేయిస్తా
- హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌ను ఆశీర్వదించండి
- సిరిసిల్ల కలెక్టరేట్‌లో మంత్రి కేటీఆర్
- హాజరైన హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- 577 డబుల్ బెడ్రూం ఇండ్లపట్టాల పంపిణీ
- 747 మందికి గృహలక్ష్మి, స్థలంలేని అర్హులకు ప్రొసీడింగ్‌లు అందజేత
- 561 మంది ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు జంబో చెక్

'స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పారదర్శకంగా పథకాలను అమలుచేస్తున్నరు. కార్యకర్తలకు సంబంధం లేకుండా, ప్రజలే కేంద్ర బిందువుగా పాలన సాగిస్తున్నరు. ఈ ప్రభుత్వం మీది.. ప్రతి పైసా మీదే. మీరు కట్టే పన్నులపైనే ఈ సర్కారు నడుస్తుంది. రాష్ట్రంలో గుడిసెల్లేని నియోజకవర్గంగా సిరిసిల్లను చేస్తా. అర్హులందరికీ ఇండ్లు కట్టించే బాధ్యత నాదే. నాపై విశ్వాసం ఉంచాలని' రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. మంగళవారం సాయంత్రం సిరిసిల్ల కలెక్టరేట్‌లో హోం మంత్రి మహమూద్ అలీతో కలిసి 577 డబుల్ బెడ్రూం ఇండ్లపట్టాలు, 747 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్‌లు, స్థలంలేని అర్హులకు ప్రొసీడింగ్‌లు, 561 మంది ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు జంబో చెక్ అందజేసి, మాట్లాడారు. సిరిసిల్ల నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఎవరైనా లబ్ధిదారులు లంచం ఇచ్చారా..? అని ప్రశ్నించిన ఆయన, లంచం తీసుకున్న అధికారిని సస్పెండ్ చేస్తానని సభాముఖంగా ప్రకటించారు. ఎట్లుండే సిరిసిల్ల.. తెలంగాణ సాధన తర్వాత ఎట్లయిందో గమనించి, ఆదుకునే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా ఎన్నుకోవాలని కోరారు.

- సిరిసిల్ల/సిరిసిల్ల రూరల్ /సిరిసిల్ల టౌన్/తెలంగాణ చౌక్, అక్టోబర్ 3

.. IVలో



# జయహో కేటీఆర్

## ప్రగతి సారథి రామన్నకు బ్రహ్మరథం

- జగిత్యాల, ధర్మపురి బహిరంగ సభలు సూపర్ సక్సెస్
- రెండు నియోజకవర్గాల నుంచి కదిలిన పల్లెలు
- వేలాదిగా తరలివచ్చిన జనం.. కిక్కిరిసిన మైదానాలు
- జోష్ నింపిన అమాత్యుడి ప్రసంగం
- అభ్యర్థులు కొప్పుల ఈశ్వర్, డాక్టర్ సంజయ్‌పై ప్రశంసల వర్షం
- భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి
- శ్రేణుల్లో నయా జోష్

జగిత్యాల బీఆర్ఎస్ గుబాళించింది. శ్రేణుల్లో నయా జోష్ కనిపించింది. ప్రగతి సారథి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ పర్యటన సూపర్ సక్సెస్ కావడంతో నూతనోత్తేజాన్ని నింపింది. మంగళవారం జగిత్యాల, ధర్మపురిలో పర్యటించిన అమాత్యుడు రామన్న, ₹573 కోట్లతో చేసిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఆయాచోట్ల నిర్వహించిన బహిరంగ సభలకు హాజరై, తన ప్రసంగంతో ఉర్రూతలూగించారు. కాంగ్రెస్ అంటే గతమని, దాని పని ఏనాడో ఖతమైపోయిందని ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేసిన బీజేపీకి నిజామాబాద్ ఎంపీ అర్వింద్ గుండు లెక్క గుండు సున్నా ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌పై ప్రశంసల వర్షం కురిపించి, భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వగా, వేలాది మంది సభికులు జైకొట్టారు.

మధ్యపేజీలో..

- జగిత్యాల/కరీంనగర్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ)/ ధర్మపురి

# కాంగ్రెస్, బీజేపీలది అధికార యావ

- ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజల్లో కనిపిస్తరు
- వాళ్లను నమ్మితే మోసపోతం
- బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి
- మంత్రి గంగుల కమలాకర్

.. 8లో